కొనసాగుతున్న దేవీ నవరాత్రులు

చింతకాని : నాగులవంచలో..

సత్తుపల్లి : లలితా త్రిపుర సుందరిగా అమ్మవారు

వైరాటౌన్: లలితా త్రిపుర సుందరి అవతారం

ఎర్రుపాలెం : అన్నపూర్ణా దేవి అలంకరణలో..

కారేపల్లి : శాకాంబరి అవతారంలో అమ్మవారు

మధిర : కుంకుమ పూజల్లో భక్తులు

కూసుమంచి : శివాలయం రోడ్డులో బాలాత్రిపుర సుందరిదేవి

ఖమ్మం వ్యవసాయం : జమ్మిబండ వద్ద శాకాంబరిదేవి అమ్మవారు

మధిర, అక్టోబర్ 6: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు అన్నపూర్ణాదేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీమాన్ శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

సత్తుపల్లి, అక్టోబర్ 6: దసరా నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని పట్టణ శివారులోని సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో కుంకుమపూజలు, సరస్వతి పూజలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

వైరాటౌన్, అక్టోబర్ 6: కోదండ రామాలయం శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో నాల్గో రోజు ఆదివారం లలిత త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

ఎర్రుపాలెం, అక్టోబర్ 6: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో నిత్య పూజా కార్యక్రమాలు, అనంతరం పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

కారేపల్లి, అక్టోబర్ 6: దసరా దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాదేవీ అమ్మవారు భక్తులకు శాకాంబరిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కారేపల్లి రైల్వేస్టేషన్ రోడ్డులోని శివాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో రకరకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

ఖమ్మం రూరల్ : నాయుడుపేటలో అమ్మవారి మండపం వద్ద మహిళలు

వైరా టౌన్ : బతుమ్మ వేడుకలు

చింతకాని : రామృష్ణాపురంలో బతుకమ్మలు ఆడుతున్న మహిళలు

ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో..

బతుకమ్మ వేడుకల్లో అమ్మవారి వేషధారణ..

ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో..

ఖమ్మం టీఎన్‌జీవోస్ ఆఫీసులో..

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో ఆదివారం ఖమ్మం జిల్లాలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు సంబురంగా జరిగాయి. ఐదోరోజు అటుకుల బతుకమ్మ పేరుతో మహిళలు ఆటాపాట కార్యక్రమం నిర్వహించారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద సందడి నెలకొంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కోలాట నృత్యాలు అలరించాయి.

– నమస్తే నెట్‌వర్క్

వేడుకగా పాతూరి ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్న పాతూరి బంధుమిత్రులు

ఖమ్మం వ్యవసాయం, అక్టోబర్ 6 : ఖమ్మం నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్‌లో ఆదివారం పాతూరి ఆత్మీయ సమ్మేళనం వేడుకగా సాగింది. వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి దాదాపు 200 మంది కుటుంబసభ్యులు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఆటాపాటలతోపాటు అనేక కబుర్లు, పెద్దలను ఘనంగా సత్కరించుకునే కార్యక్రమాలు నిర్వహించారు. పాతూరి శ్రీనివాసరావు, మధు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా సెలవుల్లో వివిధచోట్ల స్థిరపడిన కుటుంబసభ్యులను కలుసుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. 2017 నుంచి ఈ వేడుకలు జరుకుంటున్నట్లు తెలిపారు. కొవిడ్ సమయంలో మినహాయించి ఇప్పటికే రాజమండ్రి, ఉంగటూర్, విశాఖపట్నం, గుంటూరు తదితర ప్రదేశాల్లో నిర్వహించుకున్నట్లు పేర్కొన్నారు. బంధువుల్లో ఆర్థికంగా వెనుకబడిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున అందజేసినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పాతూరి పెద్దలు వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, కార్తికేయ, సందీప్, మస్తాన్ చౌదరితోపాటు పాతూరి చారిటబుల్ ట్రస్టు ఆర్గనైజింగ్ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థులకు అభినందన

విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లి, అక్టోబర్ 6: కల్లూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఇటీవల జరిగిన మెడిసిన్ కౌన్సిలింగ్‌లో సీట్లు సాధించారు. విద్యార్థులను ఆదివారం అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్కినేని రమేష్ సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు అధిగమించి ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్లు సాధించడం గర్వకారణమన్నారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఉబ్బన ఫణీందర్, ఉబ్బన ఆకాంక్ష, సయ్యద్ అసిముద్దీన్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో లక్కినేని కృష్ణ, రాజు, ఉబ్బన వెంకటరత్నం, బీరవల్లి శ్రీనివాసరావు, దామాల ప్రసాద్, నాగరాజు, ఖురేష్, దయాకర్, కృష్ణ ఉన్నారు.

పెనుబల్లి, అక్టోబర్ 6: కల్లూరు పట్టణం అంబేద్కర్‌నగర్ కృపా సత్యసువార్త ప్రార్థన మందిరంలో పట్టణంలోని మెడికల్ సీట్లు సాధించిన పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించారు. పసుమర్తి చంద్రరావు, భాగం నీరజ, దయాకర్, భాగం ప్రభాకర్, షేక్ యాకుబ్‌అలీ, బైర్ల కాంతారావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, దయాల కిషోర్‌దత్, ఎం.డీ.అయూబ్, ఎనుముల రాము, కుంచాల గురవయ్య, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, అచ్చేపల్లి కిషోర్, ఉబ్బన బాబురావు, బొడ్డు తిరుపతి రావు, బొల్లం ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★PUTTAGUNTA SITHA MAHALAKSHMI CHANGED MY NAME AS PUTTAGUNTA SITA MAHALAKSHMI, W/o. PUTTAGUNTA RAMESH, R/O. H.NO.20-5-18, CONTRACTORS COLONY BCM ROAD, PALONCHA-507115, BHADRADRI KOTHAGUDEM,TG. KMM

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వరద బాధితులకు రూ.15 వేలు వితరణ

ఎమ్మెల్యేకు విరాళం అందజేస్తున్న కర్రాలపాడు గ్రామ నాయకులు

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 6: మండల పరిధిలోని కర్రాలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం వరద బాధితులకు ఆదివారం రూ.15 వేలను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్‌కు అందజేశారు. కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, కర్రాలపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి

కొణిజర్ల, అక్టోబర్ 6: మండలంలోని సింగరాయపాలెం గ్రామంలో తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు సురభి బాబు(53) ఆదివారం మృతిచెందాడు. తాటిచెట్టుపై ఉన్న తాటి మట్టలు నరికేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య పుల్లమ్మ, కొడుకు చిరంజీవి, కుమార్తె కృష్ణవేణి ఉన్నారు.

ప్రమాద బీమా నగదు అందజేత

కొణిజర్ల, అక్టోబర్ 6: మండల పరిధిలోని పల్లిపాడు గ్రామానికి చెందిన వడ్లమూడి గోపాలకృష్ణ పల్లిపాడు పోస్టాఫీసులో గత సంవత్సరం రూ.399తో గ్రూప్ ఇన్సురెన్స్ పాలసీ తీసుకున్నాడు. గత నెల 25న గోపాలకృష్ణకు ప్రమాదం జరగడంతో హాస్పిటల్‌లో చికిత్స పొందాడు. పాలసీ తీసుకున్నందుకు బాధితుడికి రూ.41,567 బీమా నగదు మంజూరు కావడంతో మధిర సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ వై.కోటేశ్వర్, బీపీఎం ఎస్.కే.మీనా జుద్దీన్ చేతుల మీదుగా చెక్కును గోపాలకృష్ణకు అందజేశారు.

సరోజనమ్మ మృతికి నివాళి

నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, అక్టోబర్ 6: మండల మిషన్ భగీరథ సీనియర్ సభ్యుడు బేతి శ్రీనివాస్ రావు మాతృమూర్తి సరోజనమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. బీఆర్ఎస్ నాయకులు మామూనూరులోని వారి స్వగృహంలో సరోజనమ్మ మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గొల్లపూడి యాకోబు, మారాబత్తుల వెంకటేశ్వరరావు, డొక్కా శ్రీనివాసరావు, మల్లవరపు బాలాజీ, షేక్ స్మైల్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

పెనుబల్లి, అక్టోబర్ 6: మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్‌రోడ్డు వద్ద కారు బీభత్సం సృష్టించింది. సత్తుపల్లి వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు లంకాసాగర్ క్రాస్‌రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై బైక్‌ను ఢీకొట్టి ఆ తర్వాత కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న చెన్ను రాఘవులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు ముందు భాగం నుజ్జునుజ్జైంది.

పాస్టర్ స్టీఫెన్సన్ కుటుంబానికి సన్మానం

వైరాటౌన్, అక్టోబర్ 6: గత నెల 17న వైరా మండలం నుంచి మొదటి సారిగా ఏసుక్రీస్తు తిరిగిన ప్రదేశాలైన ఇజ్రాయేల్, యెరుషలేము ఇగుప్తు, జోర్దాన్, కానాను తదితర ప్రదేశాలకు వెళ్లి తిరిగివచ్చిన పాస్టర్ బి.స్టీఫెన్సన్ కుటుంబాన్ని మండల పాస్టర్లు ఘనంగా సన్మానించారు. చిలుకా చిన్న కోటయ్య, అజరయ్య, సుధాకర్, యెహెజ్కేల్, మోదుగు వినోద్‌కుమార్, రూపస్‌బాబు, యెషయా, కన్నెగంటి ఇశ్రాయేలు, తిమోతి పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంపు

మాట్లాడుతున్న సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 6: సత్తుపల్లి పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ వారి సహకారంతో ఆదివారం ఫ్రీ మెగా డీప్ దుంబ్ చిల్డ్రన్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించి మాట్లాడుతూ.. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తుపలి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గాదే చెన్నారావు, రావి నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు కృష్ణారావు, అప్పారావు, దొడ్డ కృష్ణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

పెనుబల్లి, అక్టోబర్ 6: మండలంలోని లింగపాలెం గ్రామానికి చెందిన అడపా నవీన్‌కుమార్ మండలంలోని లంకపల్లి వచ్చి పల్లెవాడ క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా సత్తుపల్లి వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న ట్యాంకర్ నవీన్‌కుమార్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్‌కుమార్‌కు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. నవీన్‌కుమార్ తండ్రి గోపాలరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బియ్యం పట్టివేత

పెనుబల్లి, అక్టోబర్ 6: మండల పరిధిలోని సూరయ్యబంజరతండా గ్రామానికి చెందిన ధరావత్ గోపాలస్వామి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గోపాలస్వామి, కొళ్ల ఫారానికి చెందిన వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుండెపోటుతో యువరైతు మృతి

కారేపల్లి, అక్టోబర్ 6: మండలంలోని సూర్యాతండాలో గుండెపోటుతో యువరైతు బాణోతు ప్రేమ్‌చంద్(32) మృతిచెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రేమ్‌చంద్ వ్యవసాయం చేస్తుంటాడు. శనివారం టేకులపల్లి మండలం ముత్యాలపాడులో మరదలు పెళ్లి చూపులకు భార్య మౌనిక, ఇద్దరు పిల్లలతో వెళ్లాడు. రాత్రి పడుకున్నాక తెల్లవారుజామున గుండెలో నొప్పిగా ఉందని చెప్పి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతనిని కొత్తగూడెంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు ప్రేమ్‌చంద్ మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య మౌనిక, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 6: మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామంలో కొందరి వేధింపులు తాళలేక ఓ వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాషా అనే వ్యక్తి గ్రామంలో కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. వారం రోజుల క్రితం పాషా ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడని గిరిజన కులపెద్దలు పంచాయతీ పెట్టి దాడికి పాల్పడ్డారు. నాటి నుంచి షాపు తీయవద్దని గిరిజనుల పెద్దలు వేధిస్తున్నారు. మనస్తాపానికి గురైన పాషా పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య నాగుల్‌మీరా ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తప్పులతడకతో డీఎస్సీ అభ్యర్థుల లిస్ట్

కారేపల్లి, అక్టోబర్ 6: తప్పులతడకతో డీఎస్సీ 2008 ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ అభ్యర్థుల లిస్ట్ ఉందని, సవరించి మరో లిస్ట్ ప్రకటించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి సభ్యులు తుడుం దెబ్బ డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఈవో నిజంగా నష్టపోయిన లిస్టును శాస్త్రీయబద్ధంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. కల్తీ రాంప్రసాద్, ఈసం భాస్కర్, చీమల శ్రీను, సీతారాములు, తాటి రామారావు, ముక్తి శ్రీను, కుంజం రాంబాబు, పాల్గొన్నారు.

ఎస్‌పీఎఫ్ కమాండెంట్‌కు అవార్డు

అవార్డు అందుకుంటున్న రాష్ట్ర ఎస్‌పీఎఫ్ కమాండెంట్ త్రినాథ్

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 6: కేంద్ర ప్రభుత్వ అవార్డుకు సత్తుపల్లికు చెందిన రాష్ట్ర ఎస్‌పీఎఫ్ కమాండెంట్ నరుకుళ్ల త్రినాథ్ ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వ అవార్డుకు ఎంపికైన కమాండెంట్ త్రినాథ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో పాటు, పూర్వవిద్యార్థులు అభినందించారు.

రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన విద్యార్థులు

రాష్ట్రపతి నిలయం వద్ద విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 6 : నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యువ టూరిజం క్లబ్ విద్యార్థులు యాభై మంది ఆదివారం భారతీయ కళా మహోత్సవం పేరిట జరుగుతున్న ఈశాన్య రాష్ట్రాల కళలు, జీవన విధానం ఆహారపు అలవాట్లు, ప్రాంతీయ వైవిధ్యమైన నృత్యరీతులను తిలకించారని ప్రిన్సిపాల్ జాకీరుల్లా తెలిపారు. రాష్ట్రపతిభవన్, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత సాంస్కృతిక శాఖ సంయుక్తంగా గత నెల 29న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన కళా మహోత్సవం ఆదివారంతో ముగిసిందని తెలిపారు. కార్యక్రమంలో యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ రమణ, అధ్యాపకులు శ్రీనివాస్, రవివర్ధన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఓపెన్ పరీక్షలు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 6 : తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ఆదివారం కొనసాగాయి. పదో తరగతి పరీక్షల్లో ఉదయం 81మందికి 66మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో ముగ్గురికి ఇద్దరు హాజరయ్యారు. ఇంటర్ పరీక్షల్లో ఉదయం 44మందికి 38మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో 63మందికి 54మంది హాజరైనట్లు కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు తెలిపారు.

సర్టిఫికెట్లు కోల్పోయిన వారి నుంచి దరఖాస్తులు

వరదల్లో ఇంటర్ సర్టిఫికెట్లు కోల్పోయిన విద్యార్థులు ఎలాంటి రుసుం లేకుండా సర్టిఫికెట్లు పొందేందుకు ఆన్‌లైన్లో దరఖాస్తులను అందజేయాలని డీఐఈవో రవిబాబు తెలిపారు. www.ygbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో స్టూడెంట్ ఆన్‌లైన్ సర్వీస్ విభాగంలో దరఖాస్తు చేయాలని కోరారు. వివరాలకు కలెక్టరేట్‌లోని డీఐఈవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లయ్య

రఘునాథపాలెం, అక్టోబర్ 6 : మండల కేంద్రం రఘునాథపాలెంలో ఆదివారం గ్రామ పంచాయతీ వర్కర్ల మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీనికి యూనియన్ జిల్లా అధ్యక్షుడు పిట్టల మల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. దీనిపై అనేకమార్లు మంత్రులు, అధికారులను కలిసినా ఫలితం లేకుండాపోయిందన్నారు. త్వరలోనే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా పెండింగ్ జీతాలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు మంగీలాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు రాందాస్, మండల జీపీ కార్మికులు రాజగోపాల్, లింగయ్య, రాము, సీతరాములు, మధు, ఉపేందర్, కళావతి, విజయలక్ష్మి, భద్రు, ధర్మేంద్ర, ప్రసాద్, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

రైతు మృతికి నివాళి

మృతదేహానికి నివాళి అర్పిస్తున్న లింగాల కమల్‌రాజు

చింతకాని, అక్టోబర్ 6: మండల పరిధిలో లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతు గూని ప్రసాద్(60) శనివారం తన పొలం వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు లచ్చగూడెం వెళ్లి మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గురజాల హనుమంతరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చింతకాని, అక్టోబర్ 6: మండలం కేంద్రంలో అనారోగ్యంతో వెంపటి నవీన్(40) మృతిచెందాడు. చింతకాని మాజీ సర్పంచ్ కిలారు సరోజిని–జగన్మోహన్‌రావు దంపతులు నవీన్ దహన సంస్కారాలకు కుటుంబ సభ్యులకు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కిలారు మనోహర్‌బాబు, కిలారు వేణుగోపాల్, షేక్ పఠాన్ షబ్బీర్‌ఖాన్, పోనుగోటి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి చేయూత..

బోనకల్లు, అక్టోబర్ 6: చిరుప్రాయంలోనే ఓ చిన్నారి గుండెకు రంధ్రం పడడంతో ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ తన ఉదారతను చాటుకున్నారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి పొదిలం రోహిత్‌కు ఇటీవల గుండె శస్త్రచికిత్స జరిగింది. చిన్నారి వివరాలు తెలుసుకున్న భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ రోహిత్‌ను పరామర్శించి ఆదివారం రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో అల్లిక కాశయ్య, ప్రభాకర్, మర్రి హరీష్, గోపి, వెంకటకృష్ణ, కార్తీక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్ కుటుంబానికి వితరణ

సత్తుపల్లి, అక్టోబర్ 6: పట్టణంలోని సీనియర్ ఫొటోగ్రాఫర్ పసల రాము ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం జరిగిన రాము సంస్మరణ సభలో జిల్లా అసోసియేషన్ బాధ్యులు రూ.10 వేల చెక్కును రాము కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మర్రెల నాగేశ్వరరావు, మారగాని వెంకటగౌడ్, కే.హరేంద్రనాథ్, స్వామి, రాము, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

9న మాదిగల చలో ఖమ్మం


మాట్లాడుతున్న ఏపూరి వెంకటేశ్వరరావు

సత్తుపల్లి, అక్టోబర్ 6: మాదిగల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న ఖమంలో జరిగే ధర్నాకు మాదిగ బిడ్డలు తరలిరావాలని ఎంఆర్‌పీఎస్ నాయకుడు ఏపూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కారు ఆమోదించి నేడు గాలికి వదిలేసిందన్నారు. ఈ బిల్లులను వెంటనే ఆమోదించాలని, ఖమ్మంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన, ధర్నా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గొల్లమందల ముత్తారావు, గోళ్లముడి శ్రీనివాసరావు, పరిగడపు లక్ష్మణ్, దాసు, రాంబాబు, రాఘవ, జానకీం, అశోక్, ప్రసాద్ ఉన్నారు.